www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

సంపుటి: 01 | సంచిక: 168 | హైదరాబాద్ | శుక్రవారం | 10-10-2025 | పేజీలు: 05 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు

## ఆర్టీసీ గురించి బీఆర్ఎస్ మాట్లాడితే నవ్వొస్తుంది..



**సిద్దిపేట పవర్ , హైదరాబాద్ :**

జంట నగరాల్లోని ఆర్టీసీ బస్సుల్లో చార్జీలను పెంచుతూ ఇటీవలే ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. అయితే, పేదలపై పెను భారం మోపేలా చార్జీల పెంపును నిరసిస్తూ.. బీఆర్ఎస్ 'చలో బస్ భవన్'కు పిలుపునిచ్చింది. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ నిరసనపై తాజాగా కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. అసలు ఆర్టీసీని విధ్వంసం చేసిందే బీఆర్ఎస్ ప్రభుత్వమని ఫైర్ అయ్యారు. మళ్లీ నేడు వారు చార్జీల పెంపు, ఆర్టీసీ కార్మికుల కష్టనష్టాలపై మాట్లాడుతుంటే నవ్వొస్తుందని అన్నారు.

నాడు 40 రోజుల పాటు ఆర్టీసీ ఉద్యోగులు సమ్మె చేస్తే పట్టించుకోని బీఆర్ఎస్ నాయకులకు ఆర్టీసీ గురించి మాట్లాడే నైతిక హక్కు ఉందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు ఆర్టీసీని క్రమంగా ప్రభుత్వ పరం చేయాలని ఆలోచన ఉన్న సమయంలో బీఆర్ఎస్ నేతలు గందరగోళం సృష్టించడం సిగ్గుచేటని కామెంట్ చేశారు. నేడు ఆర్టీసీ నిలబడిందని, ఉద్యోగుల్లో విశ్వాసం పెరిగిందంటే అందుకు ప్రధాన కారణం సీఎం రేవంత్ రెడ్డి అని అద్దంకి దయాకర్, బీఆర్ఎస్ నాయకులపై ధ్వజమెత్తారు.

### రిజర్వేషన్లపై సుప్రీంకు వెళ్లే యోచనలో

# రేవంత్ సర్కారు

**స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్లపై హైకోర్టు స్టే**

**రిజర్వేషన్లు ఇచ్చి తీరతామని స్పష్టం చేసిన మంత్రి శ్రీహరి**
**బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కై అడ్డుకుంటున్నాయని ఆరోపణ**
**బీసీలు నిరాశ చెందవద్దని మంత్రి భరోసా**

**తెలంగాణ బ్యూరో, సిద్దిపేట పవర్ :**

స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు (బీసీలకు) 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్9పై హైకోర్టు స్టే విధించడం తెలిసిందే. అయితే, ఈ విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని, బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి తీరతామని రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు. హైకోర్టు తీర్పుతో బీసీ వర్గాలు ఏమాత్రం నిరాశ చెందవద్దని, ప్రభుత్వం వారికి అండగా నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ అంశంపై న్యాయపరంగా పోరాడేందుకు ..మిగతా 2లో






# బీసీ రిజర్వేషన్ల జీవోపై హైకోర్టు స్టే

**బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు**
**హైకోర్టులో పిటిషన్లు దాఖలు**
**రెండ్రోజుల పాటు సుదీర్ఘంగా వాదనలు**
**జీవో అమలును నిలిపివేస్తూ**
**హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు**
**నిలిచిపోయిన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ**
**నాలుగు వారాల్లోగా కౌంటర్ దాఖలు**
**చేయాలని ప్రభుత్వానికి ఆదేశం**

**తెలంగాణ బ్యూరో, సిద్దిపేట పవర్ :**

బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో (నెంబర్ 9)పై హైకోర్టు స్టే విధించింది. కౌంటర్ దాఖలు చేయటానికి ప్రభుత్వానికి నాలుగు వారాల గడువు ఇచ్చింది. ప్రభుత్వ కౌంటర్ పై అభ్యంతరాలు తెలియ చేయటానికి పిటిసనర్లకు మరో రెండు వారాల గడువు విధించింది. స్టే జారీ చేసిన నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియకు తాత్కాలికంగా ఫుల్ స్టాప్ పడినట్టయ్యింది. కాగా, 9వ నెంబర్ జీవోపై హైకోర్టు స్టే ఇచ్చిన నేపథ్యంలో బీసీల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. న్యాయంగా దక్కాల్సిన రిజర్వేషన్లను సాధించుకోవటానికి మండల్ కమిషన్ లాంటి ఉద్యమానికి సిద్ధమని బీసీ నేత ఆర్.కృష్ణయ్య ప్రకటించారు. దీనిపై సీఎం స్పందన వచ్చిన తరువాత భవిష్యత్ కార్యాచరణను రూపొందిస్తామన్నారు. మరోవైపు తెలంగాణ రాజ్యాధికార పార్టీ నేడు రాష్ట్ర వ్యాప్త బంద్ కు పిలుపునిచ్చింది. కాగా, బీజేపీ, బీఆర్ఎస్ కలిసి బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు కాకుండా కుట్ర చేశాయని కాంగ్రెస్ మంత్రులు ఆరోపించారు. బీసీలకు రిజర్వేషన్లు ..మిగతా 2లో



### స్థానిక ఎన్నికలపై స్టేతో
## తీవ్రనిరాశ

**బీసీ రిజర్వేషన్లపై**
**జాప్యానికికేంద్రానిదే బాధ్యత**
**రాష్ట్ర బీజేపీ నాయకులు**
**చొరవ చూపాలి**
**9వ షెడ్యూల్ లో చేర్చేందుకు**
**రాజ్యాంగ సవరణ చేయాలి**
**సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని**

02



02

### బీసీ రిజర్వేషన్లపై
## కాంగ్రెస్ మోసం

**42 శాతం హామీ రేవంత్ రెడ్డి**
**ద్వారా నిలబడలేకపోవడం**
**న్యాయస్థానంలో నిలబడని**
**జీఓ వల్ల వివాదం**
**ఎన్నికల సమీపంలో కాంగ్రెస్**
**వ్యూహాలు , బీసీ ప్రతికూలత**

## బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ చిత్తశుద్ధి

**హైకోర్టులో ఇచ్చిన తీర్పు**
**కాపీ అందిన తర్వాత**
**మా ఆలోచన చెప్తాం**
**ఈ నెల 30 లోపు ఎన్నికలు**
**పెట్టాలని హైకోర్టు చెప్పింది**
**ఎన్నికలు జరపడానికి 42**
**శాతం బీసీ లకు రిజర్వేషన్**
**ఇవ్వాలని ప్రయత్నం చేశాం**
**2018లో బీఆర్ఎస్**
**ప్రభుత్వం రిజర్వేషన్**
**కటాఫ్ 50 శాతం చేస్తూ**
**చట్టం చేసింది**

**తెలంగాణ బ్యూరో, సిద్దిపేట పవర్ :**

బీసీ రిజర్వేషన్ల అంశంపై రాష్ట్ర రాజకీయాలు వేడెక్కుతున్న వేళ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హైకోర్టు తీర్పుపై స్పందించారు. హైకోర్టు ఇచ్చిన తీర్పు కాపీ అందిన తర్వాత పూర్తి అవగాహన చేసుకుని తదుపరి ..మిగతా 2లో



## స్టే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే..

**రాజకీయ లబ్ధి కోసమే కాంగ్రెస్**
**బీసీ రిజర్వేషన్స్ ను ఎత్తుకుంది**
**గవర్నర్ కు బిల్లు పంపించి**
**3 నెలలు కూడా ఓపిక పట్టలేదు**
**జీవో ఇచ్చి షెడ్యూల్**
**ప్రకటించడం వెనక ఉన్న మతలబేంటి?**
**బీజేపీపై బద్నాం నెట్టివేస్తున్నారు**



03

### బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చాకే
## స్థానిక' ఎన్నికలకు వెళ్తాం

**42 శాతం రిజర్వేషన్‌లతోనే ఎన్నికలకు**
**కామారెడ్డి డిక్లరేషన్ ను అమలు చేసి తీరుతాం**
**పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్**



02

## ఒక అమ్మలా ఆలోచిస్తున్నా..

**గ్రూప్1 విషయంలో**
**ప్రభుత్వ తప్పులు**
**ఎండగడతామన్న కవిత**
**15వ తేదీ వరకు నిరసన**
**కార్యక్రమాల**
**నిర్వహిస్తామని వెల్లడి**
**నియామకాలు**
**రద్దు చేసి మళ్లీ**
**పరీక్ష పెట్టాలని డిమాండ్**



**తెలంగాణ బ్యూరో, సిద్దిపేట పవర్ :**

తెలంగాణలో గ్రూప్1 నియామకాల వ్యవహారంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ, ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు వరుస ఆందోళన కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రకటించారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో గ్రూప్1 అంశంపై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు.

ఈ నెల 15న డివిజన్ బెంచ్ వెలువరించబోయే తీర్పు విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయిస్తుందని కవిత పేర్కొన్నారు. అందుకే, ఆ రోజు వరకు ప్రభుత్వంపై ఒత్తిడి కొనసాగించేందుకు వివిధ కార్యక్రమాలను రూపొందించినట్లు ఆమె స్పష్టం చేశారు. విద్యార్థి అమరవీరుల సాక్షిగా తమ పోరాటాన్ని నిన్ననే ప్రారంభించామని ఆమె గుర్తుచేశారు.

గ్రూప్1 నోటిఫికేషన్ విడుదలైన నాటి నుంచి ఫలితాలు వెలువడే వరకు ప్రతి దశలోనూ ప్రభుత్వం తప్పులు చేసిందని కవిత తీవ్రంగా విమర్శించారు. ఈ అంశాన్ని తాను శాసన మండలిలో ప్రస్తావించినప్పటికీ, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను ..మిగతా 2లో

### ఆరు గ్యారెంటీల లాగే, 42 శాతం
## బీసీ రిజర్వేషన్లు కూడా ఓ డ్రామా

**స్థానిక సంస్థల్లో 42% బీసీ రిజర్వేషన్ల జీవోపై హైకోర్టు స్టే**
**కాంగ్రెస్ పార్టీ నాటకాలు ఆడుతోందన్న హరీశ్ రావు**
**ఆరు గ్యారెంటీల లాగే బీసీలను మోసం చేసే ప్రయత్నమని విమర్శ**
**చిత్తశుద్ధి ఉంటే ఢిల్లీ వేదికగా పోరాడాలని రేవంత్ కు సవాల్**
**కేంద్రంపై ఒత్తిడి తెచ్చి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్**
**ఢిల్లీ పోరాటంలో కలిసి వచ్చేందుకు బీఆర్ఎస్ సిద్ధమని ప్రకటన**

**తెలంగాణ బ్యూరో, సిద్దిపేట పవర్ :**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీవోపై హైకోర్టు స్టే విధించడం తెలిసిందే. ఈ పరిణామంపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. బీసీలకు రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ డ్రామా ఆడుతోందని, బీసీలను మరోసారి మోసం ..మిగతా 2లో



### రిజర్వేషన్లపై సుప్రీంకు వెళ్లే యోచనలో

# రేవంత్ సర్కారు



**మొదటిపేజీ తరువాయి**

సిద్ధంగా ఉన్నామని తేల్చి చెప్పారు.
గురువారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి శ్రీహరి మాట్లాడారు. స్థానిక సంస్థల్లో బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం పెంచాలనే సదుద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం ఈ చారిత్రక నిర్ణయం తీసుకుందని గుర్తుచేశారు. అయితే, ప్రతిపక్షాలు దీన్ని అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నాయని ఆయన తీవ్రస్థాయిలో ఆరోపించారు. "ఈ కేసు వేసింది బీఆర్ఎస్ పార్టీనే. బీసీలకు న్యాయం జరగకుండా అడ్డుకోవాలనే దురుద్దేశంతో బీజేపీతో కలిసి బీఆర్ఎస్ ఈ కుట్రకు పాల్పడింది" అని ఆయన విమర్శించారు. ప్రభుత్వం తరఫున హైకోర్టులో బలమైన వాదనలు వినిపించినప్పటికీ, స్టే రావడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు.
ప్రభుత్వం తదుపరి అనుసరించబోయే వ్యూహంపై మంత్రి శ్రీహరి స్పష్టతనిచ్చారు. హైకోర్టు జారీ చేసిన తీర్పు పూర్తి కాపీ చేతికి అందిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఉన్నతస్థాయిలో సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. న్యాయనిపుణులతో సంప్రదింపులు జరిపిన అనంతరం, హైకోర్టు తీర్పును సుప్రీం కోర్టులో సవాలు చేయాలా లేదా ఇతర న్యాయపరమైన చర్యలు చేపట్టాలా అనే విషయంపై తుది నిర్ణయం తీసుకుంటామని వివరించారు. బీసీల సామాజిక న్యాయం కోసం ఎంతవరకైనా పోరాడతామని, ఈ రిజర్వేషన్ల అమలు తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.
మరోవైపు, జీవో9పై హైకోర్టు స్టే విధించడం రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాల్లో ఆందోళనను రేకెత్తించింది. ఈ పరిణామం స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ఆలస్యం కావడానికి కారణమవుతుందేమోననే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం దీనిని సామాజిక న్యాయానికి సంబంధించిన అంశంగా భావిస్తుండగా, ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలు మాత్రం ప్రభుత్వ నిర్ణయాన్ని మొదటి నుంచి విమర్శిస్తున్నాయి. ఈ నేపథ్యంలో, ప్రభుత్వం తీసుకోబోయే తదుపరి అడుగుపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. బీసీ సంఘాలు మాత్రం ప్రభుత్వానికి మద్దతుగా నిలుస్తూ, రిజర్వేషన్ల అమలు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరుతున్నాయి.

# బీసీ రిజర్వేషన్ల జీవోపై హైకోర్టు స్టే

**మొదటిపేజీ తరువాయి**

దక్కటం ఆ రెండు పార్టీలకు ఇష్టం లేదని వ్యాఖ్యానించారు. అందుకే ఇంప్లీడ్ పిటిషన్లు కూడా వేయలేదన్నారు. గవర్నర్ వద్ద బిల్లు పెండింగ్‌లో ఉండటం వల్లనే ఈ పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. అయినా, చెప్పిన ప్రకారం బీసీలకు 42శాతం రిజర్వేషన్లను కల్పించటానికి కాంగ్రెస్ కట్టుబడి ఉందన్నారు.
బీసీ రిజర్వేషన్ల అంశానికి సంబంధించి హైకోర్టులో జరిగిన రెండో రోజు విచారణ అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి వాదనలతో ప్రారంభమైంది. బీసీ కులగణనకు అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చేసినట్టు ఆయన కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఆ తరువాత ఇంటింటికి వెళ్లి సర్వే చేసినట్టు తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత సమగ్ర కులగణన సర్వే తెలంగాణలోనే జరిగిందని చెప్పారు. సర్వే జరిగినపుడు ఏ ఒక్కరూ అభ్యంతరాలు వ్యక్తం చేయలేదన్నారు. ఇక, సర్వేలో బీసీ జనాభా 57.6శాతం ఉన్నట్టుగా స్పష్టమైందని చెప్పారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. దీనికి సంబంధించిన బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టినపుడు కూడా అన్ని రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా మద్దతులను పలికాయన్నారు. అనంతరం ఈ బిల్లును ఆమోదం కోసం రాష్ట్ర గవర్నర్, భారత రాష్ట్రపతికి పంపించటంతోపాటు ప్రభుత్వం జీవో జారీ చేసిందని చెప్పారు. మార్చి నుంచి బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్నట్టు చెప్పారు. సుప్రీం కోర్టు గతంలో ఇచ్చిన తీర్పు ప్రకారం ఆరు నెలలు గడిచిపోయిన నేపథ్యంలో బిల్లుకు గవర్నర్ ఆమోదం లభించినట్టుగానే పరిగణించాల్సి ఉంటుందన్నారు.
మరో సీనియర్ న్యాయవాది రవివర్మ వాదనలు వినిపిస్తూ రిజర్వేషన్లపై రాజ్యాంగంలో ఎలాంటి సీలింగ్ లేదని తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలు కలిపి 85శాతం జనాభా ఉన్నట్టు చెప్పారు. ఈ మూడు సామాజిక వర్గాలకు సంబంధించి బీసీలకు కల్పించిన 42శాతం రిజర్వేషన్లతో కలిపి 67శాతం మాత్రమే రిజర్వేషన్లు ఇస్తున్నట్టు వివరించారు. మిగితా 15శాతం జనాభాకు 33శాతం ఇంకా ఓపెన్‌గానే ఉన్నట్టు చెప్పారు. ఇరుపక్షాల వాదనలు విన్న తరువాత హైకోర్టు బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ జారీ చేసిన జీవోపై స్టే విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కౌంటర్ దాఖలు చేయటానికి ప్రభుత్వానికి 4వారాలపాటు సమయం ఇచ్చింది. ఇక, ప్రభుత్వం దాఖలు చేసే కౌంటర్ పై ఏవైనా అభ్యంతరాలు ఉంటే పిటిషనర్లు రెండు వారాల్లోపు కౌంటర్ ద్వారా తెలియచేయాలని పేర్కొంది. రిజర్వేషన్ల జీవోపై స్టే ఇచ్చిన నేపథ్యంలో ఆరు వారాలపాటు స్థానిక సంస్థల ఎన్నికలకు బ్రేక్ పడినట్టయ్యింది.

**ఆ రెండు పార్టీల వల్లే...**

బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల కారణంగానే ఈ పరిస్థితి ఏర్పడిందని కాంగ్రెస్ మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీధర్, మాజీ మంత్రి షబ్బీర్ అలీ ఆరోపించారు. రెండో రోజు వాదనల సందర్భంగా ముగ్గురూ కోర్టుకు వచ్చి వాదనలు విన్నారు. హైకోర్టు స్టే విధించిన తరువాత కోర్టు నుంచి బయటకు వచ్చి మీడియాతో మాట్లాడారు. గవర్నర్ వద్ద బిల్లు పెండింగ్‌లో ఉండటానికి కారణం బీజేపీ పార్టీ అని విమర్శించారు. ఇక, బీఆర్ఎస్ కు కూడా బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వటం ఇష్టం లేదన్నారు. అందుకే కోర్టులో విచారణ జరుగుతున్నా కనీసం ఇంప్లీడ్ పిటిషన్ వేయలేదన్నారు. అయినా, కాంగ్రెస్ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు న్యాయ పోరాటంతోపాటు వీలైన అన్ని మార్గాల్లో ప్రయత్నిస్తామన్నారు.




**హైకోర్టు వద్ద ఉద్రిక్తత...**

బీసీ రిజర్వేషన్ల జీవోపై స్టే ఇవ్వటంతో బీసీ సంఘాల నాయకుల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో హైకోర్టు 4వ నెంబర్ గేటు వద్ద ఆయా సంఘాల నాయకులు ఆందోళన జరిపారు. వియ్ డిమాండ్ జస్టిస్ అంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. అక్కడ మీడియాతో మాట్లాడిన బీసీ నాయకుడు ఆర్.కృష్ణయ్య బీసీలకు నోటిదాకా వచ్చిన ముద్దను అడ్డుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ తొందరపాటు చర్యల కారణంగానే ఈ అన్యాయం జరిగిందని విమర్శించారు. ప్రభుత్వ స్పందన చూశాక రాష్ట్ర వ్యాప్త బంద్ కు పిలుపునిస్తామన్నారు. న్యాయమైన రిజర్వేషన్లను సాధించుకోవటానికి మండల్ కమిషన్ లాంటి ఉద్యమాన్ని నిర్మిస్తామన్నారు. బీసీలకు పదవులు దక్కుతుంటే కొందరు ఓర్వలేక పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తదుపరి కార్యాచరణను రూపొందించుకుని బీసీల సత్తా ఏమిటో నిరూపిస్తామన్నారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ ప్రతినిధులు నేడు రాష్ట్రవ్యాప్త బంద్ కు పిలుపునిచ్చారు.

## బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ మోసం

- **42 శాతం హామీ రేవంత్ రెడ్డి ద్వారా నిలబడలేకపోవడం**
- **న్యాయస్థానంలో నిలబడని జీఓ వల్ల వివాదం**
- **ఎన్నికల సమీపంలో కాంగ్రెస్ వ్యూహాలు , బీసీ ప్రతికూలత**

**తెలంగాణ బ్యూరో, సిద్దిపేట పవర్ :**



తెలంగాణ రాష్ట్రంలోని బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత విధానాలను ప్రదర్శించిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కేటీఆర్ ఇటీవల ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆయన పేర్కొన్నారు, ఇన్నాళ్లపాటు అడ్డగోలు విధానాలతో 42 శాతం హామీను నిర్ధారించకుండా నిలిపి, రేవంత్ రెడ్డి బీసీలను దారుణంగా మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.
కేటీఆర్ ప్రకారం, కాంగ్రెస్ పార్టీ న్యాయస్థానంలో నిలబడని జీఓ (గవర్నమెంట్ ఆర్డర్) ద్వారా బీసీలకు హామీ ఇచ్చినట్లు మభ్యపెట్టింది. కేంద్ర ప్రభుత్వంలో బీజేపీ కూడా వెన్నుపోటు పొడిచిన నేపథ్యంలో, ఎన్నికల సమీపంలో బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ మోసంని హైకోర్టు ఆపింది. కేటీఆర్ చెప్పారు, కాంగ్రెస్ పార్టీ తనపై ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకతను ఎదుర్కోలేక, ఎన్నికల వాయిదా కోసం బీసీ రిజర్వేషన్ల అంశాన్ని రాజకీయ ప్రయోజనానికి వాడుకుంది. ఈ విధానం ద్వారా బీసీ లకు చెల్లించాల్సిన హక్కులు దుర్వినియోగం అయ్యాయని ఆయన దృష్టి సారించారు.
కనీసం ప్రజా వ్యతిరేకత ఎదుర్కోవలసిన పరిస్థితిని సృష్టించిన కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేసిన గుణపాఠాన్ని తప్పనిసరిగా ఎదుర్కోవాల్సి ఉంటుంది అని కేటీఆర్ హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో బీసీ రిజర్వేషన్ల చర్చను మళ్లీ చురకగా వేశాయి, ఎన్నికల ముంగిట కాంగ్రెస్ పార్టీ పద్ధతులు , బీసీ సమూహాలపై గుండెపోటును రేకెత్తిస్తున్నాయి.

## బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ చిత్తశుద్ధి

**మొదటిపేజీ తరువాయి**



చర్యలపై నిర్ణయం తీసుకుంటామని ఆయన తెలిపారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ, “హైకోర్టు 2025 సెప్టెంబర్ 30లోపు ఎన్నికలు జరపాలని స్పష్టంగా చెప్పింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు మేము గట్టి ప్రయత్నం చేశాం. కానీ, 2018లో బీఆర్ఎస్ ప్రభుత్వం రిజర్వేషన్ పరిమితిని 50 శాతం కట్ ఆఫ్ చేసి చట్టం చేసింది. ఆ సమయంలో వారు ఓబీసీ రిజర్వేషన్‌పై ఎలాంటి కసరత్తు చేయలేదు” అని అన్నారు.
భట్టి విక్రమార్క మాట్లాడుతూ, “ఇప్పుడు బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు మాపై నిందలు వేస్తున్నాయి. కానీ ప్రజలు అమాయకులు కాదు, బీసీ సంఘాల నాయకులు అంతకంటే అమాయకులు కాదు. ఎంపిరికల్ డాటా లేకుండా రిజర్వేషన్ ఇవ్వలేమని కోర్టు అప్పటికే చెప్పింది. అందుకే మేము శాస్త్రీయంగా సిపెక్ సర్వే నిర్వహించాం. దానిని బిల్లు రూపంలోకి తెచ్చాం. ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తపడ్డాం” అని స్పష్టం చేశారు.
“మేము అసెంబ్లీలో ఆమోదించిన బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉంది. తెలంగాణ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన బిల్లును ఆపింది ఎవరు? బీజేపీ ప్రభుత్వం కదా? వాళ్లే బీసీలకు న్యాయం అడ్డుకుంటున్నారు. బీఆర్ఎస్ 50 శాతం స్లాబ్ దాటకుండా చట్టం చేసిందంటే అదే నిరూపణ. బీసీల నోటికాడి ముద్దను రెండు పార్టీలు లాక్కున్నాయి” అని భట్టి విమర్శించారు.
“గవర్నర్ బిల్లును మూడు నెలలు ఆపి ఉంచినా, నిర్ణయం తీసుకోకపోతే అది చట్టంగా మారినట్టే. అందుకే మేము జీఓ 9 జారీ చేశాం. సర్వేలో పాల్గొనని పార్టీలు ఇవాళ మాపై విమర్శలు చేస్తూ తగుదనమా అంటున్నాయి. మిమ్మల్ని ప్రజలు క్షమించరు. న్యాయస్థానాల్లో, రాజకీయంగా కూడా 42 శాతం రిజర్వేషన్ కోసం మా పోరాటం కొనసాగుతుంది” అని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.
“మేము బీసీ రిజర్వేషన్ల కోసం ధర్నాలు చేసినప్పుడు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఎక్కడ ఉండేవి? అప్పట్లో మాతో రాలేదు, ఇప్పుడు రండి అంటున్నారు” అంటూ ఆయన ఎద్దేవా చేశారు.

## బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చాకే

# ‘స్థానిక’ ఎన్నికలకు వెళ్తాం

- **42 శాతం రిజర్వేషన్‌లతోనే ఎన్నికలకు**
- **కామారెడ్డి డిక్లరేషన్ ను అమలు చేసి తీరుతాం**
- **కాంగ్రెస్ శ్రేణులు ధైర్యంగా ఉండాలి**
- **పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్**

**తెలంగాణ బ్యూరో, సిద్దిపేట పవర్ :**



బీఆర్ ఎస్ ప్రభుత్వం విధించిన 50 శాతం రిజర్వేషన్ల సీలింగ్ వలనే బీసీలకు 42 శాతం అమలు కష్టతరంగా మారిందని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. గురువారం ఆయన గాంధీభవన్ లో మీడియాతో మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీ కోర్టు, చట్టాలను నమ్ముతుందన్నారు.
హైకోర్టులో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ల పై కోర్టు స్టే ఇచ్చిందన్నారు. కోర్టు తీర్పు డాక్యుమెంట్ కాపీలు వచ్చిన తరువాత భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. బీసీ లకు రిజర్వేషన్లు ఇవ్వడం ఇష్టం లేని బీజేపీ ,బీఆర్ఎస్ లు నోటికాడి ముద్దలాగుతున్నాయన్నారు. తాము బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి చిత్తశుద్ధితో అనేక కార్యక్రమాలు చేశామన్నారు. కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధి తో పని చేసినందునే, బ్రిటిష్ కాలంలో చేసిన కుల సర్వే తర్వాత దేశంలో మొదటిసారి తెలంగాణలో శాస్త్రీయ బద్ధంగా సర్వే నిర్వహించామన్నారు. బీసీల పట్ల చిత్తశుద్ధి ఉన్నందునే కామారెడ్డి డిక్లరేషన్ ను ప్రకటించామన్నారు. ఏడాదిన్నర కాలంగా ఎన్నికలు జరగాల్సి ఉన్నా... రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాత నే ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. సీఎం,కేబినెట్ పార్టీ అంత ఢిల్లీ వెళ్లి ధర్నా చేశామన్నారు. బీసీ సంఘాలు, కుల సంఘాలు ధర్నా చేస్తే బీజేపీ, బీఆర్ ఎస్ లు ఎందుకు చేయలేదు? అని ప్రశ్నించారు. తమ సీనియర్ నాయకులు వీహెచ్ లాంటి వారు హైకోర్టు లో ఇంప్లీడ్ అయితే , బీజేపీ, బీఆర్ ఎస్ నేతలు ఎందుకు ఇంప్లీడ్ కాలేదని ప్రశ్నించారు.
ఇక గురువారం పార్టీ ముఖ్య నాయకులతో జరిగిన జూమ్ మీటింగ్ లో పీసీసీ చీఫ్ మాట్లాడుతూ..బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు. స్థానిక సంస్థలకు నోటిఫికేషన్ ఇచ్చి, మొదటి విడత ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో నామినేషన్లు ప్రాసెస్ కూడా ప్రారంభం అయ్యాయన్నారు. దేశ చరిత్రలో స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లు అనేది ఒక పెద్ద సామాజిక విప్లవమన్నారు. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ చేసిన కృషిని ప్రజల్లో బాగా తీసుకుపోవాలన్నారు. ఓట్ చోరీ విషయంలో ఏఐసీసీ ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందన్నారు. అక్టోబరు 15 నాటికి సంతకాల సేకరణ చేసి ఏఐసీసీకి పంపాల్సిన అవసరం ఉన్నదన్నారు. ప్రతి గ్రామానికి 100 చొప్పున సంతకాల సేకరణ చేసి పంపించాలన్నారు. డీసీసీ అధ్యక్షులు, నియోజక వర్గాలలో ఎమ్మెల్యేలు, ఇంచార్జ్ లు ప్రత్యేక శ్రద్ధ తీస్కొని సంతకాల సేకరణ పూర్తి చేయాలన్నారు.

### ఆరు గ్యారెంటీల లాగే, 42 శాతం

# బీసీ రిజర్వేషన్లు కూడా ఓ డ్రామా

**మొదటిపేజీ తరువాయి**

చేసేందుకు కుట్ర పన్నిందని ధ్వజమెత్తారు. కేవలం ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే కాంగ్రెస్ పార్టీ ఇలాంటి ఎత్తుగడలు వేస్తోందని, వారి కుట్రలు ఇప్పుడు పటాపంచలయ్యాయని అన్నారు.
గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టినట్లే, ఇప్పుడు 42 శాతం బీసీ రిజర్వేషన్ల పేరుతో మరో డ్రామాకు తెరతీశారని హరీశ్ రావు ఆరోపించారు. బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీకి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని, 22 నెలలుగా ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గల్లీలో డ్రామాలు సృష్టిస్తున్నారు తప్ప, అసలు పోరాటం చేయాల్సిన ఢిల్లీలో మౌనంగా ఉన్నారని విమర్శించారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలంటే, దానికి చట్టబద్ధత కల్పించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని, ఆ దిశగా రేవంత్ రెడ్డి ఎందుకు ఒత్తిడి తేవడం లేదని ఆయన ప్రశ్నించారు.
కేవలం స్థానిక సంస్థల ఎన్నికలను ఆలస్యం చేసేందుకే ప్రభుత్వం తూతూమంత్రంగా జీవో ఇచ్చి చేతులు దులుపుకుందని హరీశ్ రావు ఆరోపించారు. "55 ఏళ్ల పాటు కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, బీసీ రిజర్వేషన్ల కోసం ఏనాడూ చిత్తశుద్ధితో పనిచేయలేదు. ఇప్పుడు రాష్ట్రంలో అధికారంలోకి రాగానే బీసీలపై కపట ప్రేమ చూపిస్తోంది. మీకు నిజంగానే బీసీలపై ప్రేమ ఉంటే, మీ జాతీయ నాయకులతో కలిసి ఢిల్లీలో పోరాటం చేయండి. పార్లమెంటులో ఈ అంశంపై చట్టం చేయించి, దాన్ని రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్పించండి. అప్పుడే బీసీలకు నిజమైన న్యాయం జరుగుతుంది" అని ఆయన సవాల్ విసిరారు.
బీసీల హక్కుల కోసం ఢిల్లీ వేదికగా చేసే పోరాటంలో అఖిలపక్షాలను భాగస్వామ్యం చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఉద్యమ పార్టీగా బీఆర్ఎస్ ఎల్లప్పుడూ బీసీల పక్షాన నిలుస్తుందని స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, ఈ పోరాటానికి కాంగ్రెస్ పార్టీ కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి డ్రామాలు ఆపి, బీసీల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేయాలని హరీశ్ రావు హితవు పలికారు.

## స్థానిక ఎన్నికలపై స్టేతో తీవ్రనిరాశ

- **బీసీ రిజర్వేషన్లపై జాప్యానికికేంద్రానిదే బాధ్యత**
- **రాష్ట్ర బీజేపీ నాయకులు చొరవ చూపాలి**
- **9వ షెడ్యూల్ లో చేర్చేందుకు రాజ్యాంగ సవరణ చేయాలి**
- **సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని**

**తెలంగాణ బ్యూరో, సిద్దిపేట పవర్ :**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ విడుదలైన స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ స్టే రావడం తీవ్ర నిరాశకు గురి చేసిందని సీపీఐ రాష్ట్రకార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం మీడియా ప్రకటన విడుదల చేశారు. బీసీలకు పెంచిన రిజర్వేషన్ జాప్యానికి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత అన్నారు. ఇప్పటికే శాసనసభలో బిజెపి సహా అన్ని పక్షాలు రెండు సార్లు బిసి రిజర్వేషన్ 42 శాతానికి పెంచే బిల్లులనే ఏకగ్రీవంగా ఆమోదించాయని, దాంతో పాటు రిజర్వేషన్ పెంచుతూ జారీ చేసిన ఆర్డినెన్స్ కూడా ఉందన్నారు. ఈ మూడింటిని రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ కు పంపినప్పటికీ కేంద్రానికి పంపగా పెండింగ్ ఉన్నాయన్నారు. కేంద్రం వద్ద శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు నెలల తరబడి పెండింగ్ ఉన్నందునే స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు స్టే విధించడానికి కారణమైందన్నారు. దీనికి పూర్తి బాధ్యత కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానిదే అన్నారు. తక్షణమే శాసనసభ ఆమోదించిన స్థానిక సంస్థలు, ఉద్యోగ, విద్య రంగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పన బిల్లులను ఆమోదిస్తే, ఎలాంటి ఆటంకాలు లేకుండా పెంచిన రిజర్వేషన్ ఎన్నికలు యథావిధిగా నిర్వహించవచ్చు అన్నారు. ఇప్పటికైనా బీజేపీ రాష్ట్ర నాయకులు ఇందుకు చొరవ చూపాని, 9వ షెడ్యూలులో చేర్చేందుకు రాజ్యాంగ సవరణ అవసరమేతే కేంద్రం తక్షణమే పార్లమెంటును సమావేశపరిచి, ఆ ప్రక్రియను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్ 50 శాతం పరిమితి పేరుతో ఏళ్ళ తరబడి బీసీల రిజర్వేషన్ పెంపు అంశాన్ని నాన్చడం ఏ మాత్రం తగదన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల(ఈడబ్ల్యూసీ) రిజర్వేషన్ వర్తింపులో ఈ పరిమితిని ఇప్పటికే దాటి పోయిన విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలన్నారు. గవర్నర్ వద్ద పెండింగ్ ఉన్న బిల్లులు నిర్ణీత కాలపరిమితి లోగా ఆమోదం లభించకపోతే, నోటిఫై చేయవచ్చని తమిళనాడు కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పరిశీలించాలన్నారు. 2025 గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశాలపై నిపుణుల సలహా తీసుకోవాలని, అవసరమైతే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు.

# ఒక అమ్మలా ఆలోచిస్తున్నా..



**మొదటిపేజీ తరువాయి**

ఎండగట్టడమే లక్ష్యంగా ఈ రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ఆమె వివరించారు.
ప్రస్తుతం చేపట్టిన నియామకాలను వెంటనే రద్దు చేసి, మళ్లీ పరీక్ష నిర్వహించాలని ప్రభుత్వం నుంచి ఆశిస్తున్నట్లు కవిత తెలిపారు. మీడియా, సోషల్ మీడియా ఒత్తిడితోనైనా ప్రభుత్వం స్పందించి సరైన నిర్ణయం తీసుకోవాలని ఆమె అన్నారు. రౌండ్ టేబుల్ సమావేశంలో చేసిన తీర్మానాన్ని గవర్నర్‌కు, ముఖ్యమంత్రికి అందజేస్తామని ఆమె పేర్కొన్నారు.
తెలంగాణ విద్యార్థులకు ఎలాంటి అన్యాయం జరిగినా సహించేది లేదని కవిత హెచ్చరించారు. అభ్యర్థులకు తమ సంస్థ ‘జాగృతి’ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని ఆమె భరోసా ఇచ్చారు.




# 'స్టే' బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే..

- రాజకీయ లబ్ధి కోసమే కాంగ్రెస్ బీసీ రిజర్వేషన్స్ ను ఎత్తుకుంది
- గవర్నర్ కు బిల్లు పంపించి 3 నెలలు కూడా ఓపిక పట్టలేదు
- జీవో ఇచ్చి షెడ్యూల్ ప్రకటించడం వెనక ఉన్న మతలబేంటి?
- బీజేపీపై బద్నాం నెట్టివేస్తున్నారు
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు

**తెలంగాణ బ్యూరో, సిద్దిపేట పవర్ :**


బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 9పై తెలంగాణ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిందని, స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ పై స్టే విధించిందని, ఈ స్టేకు బాధ్యత రాష్ట్ర ప్రభుత్వమే వహించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు డిమాండ్ చేశారు. నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. హైకోర్టు కేసును నాలుగు వారాలకు వాయిదా వేసిందని, కోర్టు స్టే విధించడానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాలే కారణమని విమర్శలు చేశారు. రాజకీయ లబ్ధి కోసమే కాంగ్రెస్ బీసీ రిజర్వేషన్ల అంశాన్ని ఎత్తుకుందని మండిపడ్డారు. నియమ, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిందని ధ్వజమెత్తారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే అంశానికి బీజేపీ కట్టుబడి ఉందన్నారు. అసెంబ్లీలో బీసీ బిల్లుకు, ఆర్డినెన్స్ కు బీజేపీ సంపూర్ణ మద్దతు ప్రకటించిందని గుర్తుచేశారు. బీజేపీ ఎంపీ ఆర్ కృష్ణయ్య ఇంప్లీడ్ పిటిషన్ కూడా వేశారని రాంచందర్ రావు తెలిపారు. గవర్నర్ కు బిల్లు పంపించి మూడు నెలలు కూడా అవ్వలేదని, ప్రభుత్వం ఏమాత్రం ఓపిక పట్టలేదని ఫైరయ్యారు. జీవో ఇచ్చి షెడ్యూల్ ప్రకటించడం వెనక ఉన్న మతలబేంటని రాంచందర్ రావు ప్రశ్నించారు. కేవలం బీజేపీని బద్నాం చేసేందుకే ఈ నాటకాలని విరుచుకుపడ్డారు. హైకోర్టు స్టేకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని, వెంటనే సర్కార్ సుప్రీంకోర్టుకు వెళ్లాలని డిమాండ్ చేశారు. రాజకీయ స్వలాభం కోసం బీసీల హక్కులను కాంగ్రెస్ పణంగా పెట్టిందని రాంచందర్ రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. అసలు బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ హైకోర్టులో పిటిషన్లు వేసినవారు కాంగ్రెస్ కు చెందినవారేనని రాంచందర్ రావు ఆరోపించారు. ఇదిలా ఉండగా తొలుత సినీ నటుడు జేఎల్ శ్రీనివాస్, మాజీ సైనికుడు, బ్యాంకు రిటైర్డ్ అధికారి జీఎల్ కృష్ణారావు, భగవద్గీత ఫౌండేషన్ సీఈవో స్వాతి మీనన్ రాంచందర్ రావు అధ్యక్షతన నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బీజేపలో చేరారు. కాగా వారికి రాంచందర్ రావు కండువా కప్పి ఆహ్వానించారు.

# గంభీర్ పూర్ లో ఐకేపీ సెంటర్ ప్రారంభించిన సిసి టీ పరుశరాములు

- దళారులను నమ్మే మోస పోవద్దు

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 9**

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పరిధి లోని 1)గంబీర్ పూర్ 2)గోసాన్ పల్లి 3) బొప్పా పూర్ 4)చౌదర్ పల్లి .గ్రామాలల్లో ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఏపీఎం రామకృష్ణ. సిసి టి పరుశరాములు. గ్రామపంచాయతీ కార్యదర్శి చంద్రం.సి ఎ లు జింక లక్ష్మణ్. ఏ పద్మ. గోసాన్ పల్లి రాధికవిజయ. హైమావతి మరియు ఏ ఓ సురేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ గ్రేడ్. (2389) బి గ్రేడ్2369 వడ్లకు ఒక్క క్వింటాల్ కు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని వారు తెలిపారు. ప్రతి రైతు ధాన్యాన్ని ఐకెపి కొనుగోలు కేంద్రంలోని విక్రయించాలని. దళారులను నమ్మి మోసపోవద్దని వరి ఈ సందర్భంగా . ఐకెపి సెంటర్ ప్రారంభం నుండిచివరి గింజ వరకు ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. రైతులు ధాన్యాన్ని కళ్లలా వద్ద ఆరబెట్టుకొని తీసుకరావాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ సెక్రెటరీ చంద్రం. సిఏలు గోసాన్ పల్లి రాధిక. లక్ష్మణ్. పద్మ. నరసవ్వ. వినోద. ఎల్లవ్వ. తదితరులు పాల్గొన్నారు








# స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ విజయం ఖాయం

- ప్రజల్లోకి వెళ్లడానికి మరింత సమయం దొరికింది
- సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ అక్టోబర్ 9 ప్రతినిధి**

స్థానిక సంస్థల ఎన్నికల్లో దుబ్బాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించబోతున్నదని నియోజకవర్గ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డిధీమా వ్యక్తం చేశారు. దుబ్బాకలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ,ప్రభుత్వం పట్ల ప్రజలు సానుకూలంగా ఉన్నారని ఆయన తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో అవలంభించాల్సిన వ్యూహాలు, అభ్యర్థుల ఎంపిక, ప్రచార శైలి, ప్రజల్లోకి ప్రభుత్వ పథకాలను తీసుకెళ్లడం, ప్రతిపక్షాల విమర్శలకు ఎప్పటికప్పుడు ధీటుగా బదులివ్వడం, సోషల్ మీడియాలో జరిగే అసత్య ప్రచారాలను ఎదుర్కొని.ప్రజలకు నిజాలు తెలియజేయడం వంటి పలు అంశాలు సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు, నాయకులకు టికెట్ల కేటాయింపులో మొదటి ప్రాధాన్యం ఇస్తామన్నారు.టికెట్ల కేటాయింపు విషయంలో పార్టీ నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటామన్నారు.నాయకుల మధ్య సమన్వయ లోపం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేరువ చేయాలన్నారు. సోషల్ మీడియా వేదికగా ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ఆరోపణలను బలంగా తిప్పికొడుతూనే, ప్రజలకు వాస్తవాలు తెలిపేలా కార్యకర్తలను సమాయత్తం చేయాలని ఆయన సూచించారు. ఇట్టి కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఐలపురం కనకయ్య యాదవ్, దౌల్తాబాద్ మండల అధ్యక్షుడు పడాల రాములు రాయపోల్ అధ్యక్షులు తప్పటి సుధాకర్, చేగుంట అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ నార్సింగ్ అధ్యక్షులు వినోద్ కుమార్ గుప్తా సీనియర్ నాయకులు కర్ణాల శ్రీనివాసరావు జిల్లా నాయకులు ఆత్మ కమిటీ డైరెక్టర్లు యూత్ కాంగ్రెస్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..







# జగదేవపూర్ జడ్పీటీసీ బరిలో పిట్టల రాజు ముదిరాజ్ కు పీఠం దక్కేనా

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**

జగదేవపూర్ స్థానిక సంస్థల ఎన్నికల వేళ జగదేవపూర్ మండలంలో రాజకీయ వేడి రోజు రోజుకు పెరుగుతోంది.ఈ నేపథ్యంలో బీసీ మహిళా స్థానంగా కేటాయించిన జడ్పీటీసీ సీటు నుంచి పోటీకి సిద్ధమని ధర్మారం గ్రామ మాజీ సర్పంచ్, కొరివి కృష్ణ స్వామి జిల్లా అధ్యక్షులు పిట్టల రాజు ముదిరాజ్, భార్య పిట్టల కవిత ముదిరాజ్ బరిలో సిద్ధంగా ఉన్నారు. మంగళవారం హైదరాబాద్ లోని మాజీ మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావుని వారి నివాసం లో ధర్మారం గ్రామ మాజీ సర్పంచ్ పిట్టల రాజు ముదిరాజ్, పలువురు మర్యాద పూర్వకంగా హరీష్ రావు కలిశారు. జగదేవపూర్ మండలం లో ముదిరాజుల ఓట్లు ఎక్కువ ఉన్నాయని 11 గ్రామాల ప్రజల, సర్పంచ్ ల మద్దతు ఉందని నాకు సంస్థల ఎన్నికల్లో ధర్మారం గ్రామానికి జడ్పీటీసీ అవకాశం కల్పించాలని హరీష్ రావును కోరారు.మండల నాయకులందరూ సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకొని మాట్లాడుకోవాలన్నారు. జగదేవపూర్ జడ్పీటీసీ బిఆర్ఎస్ పార్టీ నుండి బరిలో నిలిచేందుకు సిద్ధంగా ఉన్నానన్ని బి అర్ ఎస్ పార్టీ గెలుపును ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మాత్రం రాజు ముదిరాజ్ అభ్యర్దిత్వం పట్ల పార్టీ శ్రేణుల్లో,మండల ముదిరాజ్ కుటుంబాల్లో పల్లెల్లో సానుకూలత వ్యక్తం అవుతుండడంతో ఆయనకు టికెట్ ఖాయమని భావన వ్యక్తంమౌతోంది.బిఆర్ ఎస్ పార్టీ మాజీ మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావు, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి,నియోజక వర్గం ఇంచార్జీ వంటేరు ప్రతాప్ రెడ్డి లు నన్ను విశ్వసించి అవకాశం ఇస్తే తప్పకుండా గెలిచి చూపిస్తాను.అని ప్రజా సేవే నా ధ్యేయం అని చెప్పారు, ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ, గ్రామీణ సమస్యలపై తన గళం వినిపిస్తానని రాజు ముదిరాజ్ స్పష్టం చేశారు. ప్రజలతో మమేకమై పని చేసే నాయకత్వం అవసరమని, రాజకీయాలు ప్రజా సేవకు వేదిక కావాలని వారు అన్నారు.మండలం లో అభ్యర్థుల ఎంపిక పై ప్రజల ఎదురు చూపు...! మండలం లోని బడుగు బలహీన వర్గాల పల్లెల్లో ఎక్కువగా ముదిరాజ్ ఓట్లు ఉండటం తో తనకంటూ ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకున్న రాజు ముదిరాజ్ కు టికెట్ కేటాయిస్తే పార్టీ సులువుగా గెలుస్తుందని పలువురు నేతలు ప్రజలు కూడా సూచించినట్లు తెలుస్తోంది.



# బీసీ రిజర్వేషన్లు సామాజిక విప్లవం

- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేశిరెడ్డి రవీందర్ రెడ్డి

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :**

జగదేవపూర్ స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు దేశ చరిత్రలోనే ఓ సామాజిక విప్లవమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా కేశిరెడ్డి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ కృషి చేశాయని తెలిపారు. ఇదే విషయాన్ని పార్టీ శ్రేణులు ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని తెలిపారు.




# చీఫ్ జస్టిస్ గవాయ్ పై మతోన్మాదుల దాడిని తీవ్రంగా విచారిస్తూ ఇలాంటి మతోన్మాధులను విచారణ జరిపి ఉరి తీయాలి

- అంబేద్కర్ సంఘం జిల్లా కార్యదర్శి కరికేరాములు

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 9**

రాజ్యాంగ బద్ధమైన న్యాయవాద వృత్తిలో ఉన్న ఒక లాయర్ దేశ అత్యున్నత న్యాయ వ్యవస్థకు భంగం కలిగే విధంగా భారతదేశ ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న సీజెఐ గవాయ్ పై షూ తో దాడికి ప్రయత్నించడం భారత ప్రభుత్వానికే సిగ్గుచేటని అతనిపై దేశద్రోహం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కరికేరాములు మాట్లాడుతూ బిజెపి పాలిత రాష్ట్రాలలో ఉన్మాదాన్ని నెత్తికెక్కించుకున్న మతోన్మాదులు, దళితులపై అనేక రకాలుగా అఘాయిత్యాలకు పాల్పడమే కాకుండా,వారిపై దాడులకు పాల్పడుతున్నారని అన్నారు.భారత రాజ్యాంగం మీద,మహనీయులు అంబేద్కర్ మీద చిల్లర ప్రజలను నెత్తికెక్కించుకున్నావని అంటూ ప్రధాన న్యాయమూర్తిని ఉద్దేశించి మాట్లాడటం చూస్తుంటే ఆ లాయర్ ఎంత ఉన్మాదుల మారాడో తెలుస్తుందని అన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం లో ఉన్న న్యాయ శాఖ మంత్రి కేంద్ర హోమ్ మంత్రి తక్షణమే రాజీనామా చేయాలి అని డిమాండ్ చేసినారు..డిమాండ్ చేస్తూ ప్రజా స్వామ్య భారత దేశం లో ఇక ముందు ఇలాంటి సంఘటనలు జరగవద్దు అంటే బాధితుడిని వాడి వెనుక ఉన్న కుట్ర దారులను విచారణ జరిపి కఠినంగా ఈ విషయం పై వెంటనే భారత ప్రధాని స్పందించాలని డిమాండ్ చేసినాడు ప్రధానన్యాయ మూర్తిపై దాడికి పాల్పడిన ఆ లాయర్ ను న్యాయవాద వృత్తి నుండి శాశ్వతంగా తొలగించాలని,దేశ ద్రోహం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్ట్ ప్రధానన్యాయ మూర్తిగారి పై దాడిచేయడం అంటే,దేశ న్యాయ వ్యవస్థ పై, ఈ దేశ రాజ్యాంగం పై దాడి చేసినట్లే అని అన్నారు. ఈ సంఘటన దేశంలోని దళితుల మనోభావాలను దెబ్బతీసినట్టుగా ఎంత గానో గాయ పరుస్తుంది అని అన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే దళితుల మనో భావాలను కాపాడాలి అని డిమాండ్ చేశారు



# గాంధీ ఆసుపత్రిలో ప్రపంచ దృష్టి దినోత్సవం

**సికింద్రాబాద్, అక్టోబర్ 9 ( సిద్దిపేటపవర్ ):**

ప్రపంచ దృష్టి దినోత్సవం సందర్భంగా గురువారం గాంధీ ఆసుపత్రి ఆప్తమాలజీ విభాగం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విభాగాధిపతి డా. రవి శేఖర్ రావు మాట్లాడుతూ... కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, సమయానికి కంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనేక కంటి వ్యాధులను నివారించవచ్చని తెలిపారు.కంటి సంరక్షణ, కంటి దానం ప్రాముఖ్యతపై వైద్యులు డాక్టరు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దీపక్ రెడ్డి, డా.సుజని డా.ప్రావీణ్య, డాక్టర్ సింధు,జూనియర్ డాక్టర్లు, పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.




# దుబ్బాకలో శ్రీశ్రీశ్రీ బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవం ఘనంగా నిర్వహణ

**దుబ్బాక సిద్దిపేట పవర్ అక్టోబర్ 9 ప్రతినిధి**

దుబ్బాక ప్రధాన గ్రామదేవత అయిన శ్రీశ్రీశ్రీ బొడ్రాయి (నాభిశిల, భూలక్ష్మిదేవి) ప్రతిష్ఠాపన మహోత్సవంలో భాగంగా వివిధ పవిత్ర కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంలో గణపతి పూజ, పుణ్యాహవాచనము, పంచగవ్య ఆరాధన, యాగశాల ప్రవేశం, అఖండ దీప స్థాపన, మంటప ఆరాధనలు, ప్రధాన కలశ స్థాపన, ఉపచార పూజలు వైభవంగా జరిగాయి. ఈ విశిష్ట కార్యక్రమాల్లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక గౌడ్ పాల్గొని బొడ్రాయిని దర్శించుకున్నారు మరియు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.





## మతంతరా వివాహం మహిళ హత్య కేసులో ముగ్గురు నిందితుల అరెస్టు

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతి-నిధి :**

మతంతరా వివాహం మహిళా హత్య కేసులో ముగ్గురు నిధితులు అరెస్ట్..గజ్వేల్ ఏసిపి నరసింహులు కేసు వివరాలు తెలియపరుస్తూ జగదేవపూర్ మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన ఆలేటి యాదవ రెడ్డికి ఇద్దరు కుమార్తెలు. చిన్న కూతురు అయిన అపర్ణ, తన ఇంటి సమీపంలో ఉండే అబ్బాస్ అనే వ్యక్తిని ప్రేమించింది. పెళ్లికి అపర్ణ తల్లిదండ్రులు ఒప్పుకోకపోవడంతో ఈ సంవత్సరం జనవరిలో ప్రేమ వివాహం చేసుకుంది. అప్పటి
నుండి అబ్బాస్, అపర్ణలు జనగాం, తర్వాత అక్కడి నుండి కుకునూరు పల్లిలో, కొద్ది రోజులు నివాసం ఉన్నారు. మూడు నెలల క్రితం అపర్ణ, అబ్బాస్ మధ్య గొడవలు రావడంతో అపర్ణ తన తండ్రి అయిన యాదవ రెడ్డి వద్దకు వచ్చింది. తిరిగి అబ్బాస్ దగ్గరికి వెళ్దామని ఆలోచనతో అపర్ణ, అబ్బాస్ ను తనను తీసుకొని వెళ్ళమని కోరగా ఈ నెల అక్టోబర్ 7న మధ్యాహ్నం 3 గంటలకు అబ్బాస్ తన కారు తీసుకొని అపర్ణ, ఇంటికి వచ్చి తనతో పాటు తీసుకొని వెళ్ళాడు. అపర్ణ తిరిగి అబ్బాస్ తో వెళ్లిపోయిందని ఆగ్రహంతో యాదవరెడ్డి అతని భార్య నిర్మల, యాదవ రెడ్డి, తమ్ముడు రాంరెడ్డి, ఒక ఇనుప రాడ్ ను తీసుకొని వారి ఇంటికి సమీపంలోనే ఉండే అబ్బాస్ యొక్క ఇంటికి వెళ్లి అతని తల్లి అయినా సైనా బేగం ను ఇనుపరాడు తో తలపై బాధడంతో ఆమె తీవ్ర గాయాల పాలయింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే వెళ్లి ఆమెను ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యంలో ఆమె మృతి చెందింది. అనంతరం మృతురాలి కొడుకు అయిన అబ్బాస్ యొక్క ఫిర్యాదు మేరకు 332(ఏ), 103(1) ఆర్/డబ్ల్యూ 3(5)బి యన్ యస్ లో కేసు నమోదు చేసిన జగదేవపూర్ పోలీసులు దర్యాప్తులో భాగంగా ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని వారు హత్యకు ఉపయోగించిన ఇనుప రాడు, కర్ర స్వాధీనం చేసుకుని ముగ్గురిని జ్యుడీషియల్ రిమాండ్ పంపించడం జరిగిందని ఏసీపి ఒక ప్రకటనలో తెలిపారు.
ఈ సమావేశంలో గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్ రెడ్డి, జగదేవపూర్ ఎస్ఐ కృష్ణారెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల గెలుపుతోనే కాన్షి రం కి నిజమైన నివాళ్ళు

- **కదాసి రవీందర్ బీఎస్పీ రాష్ట్ర నాయకులు**

**సిద్దిపేట పవర్ మిరుదొడ్డి అక్టోబర్9**

సిద్దిపేట జిల్లా కేంద్రంలోబహుజన రాజ్యాన్ని సాధించి బహుజనులను రాజ్యాధికార పీఠం మీద కూర్చోబెట్టిన రాజకీయ శాస్త్ర వేత్త, బహుజన రాజకీయ పితామహుడు బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్య_కాన్షిరం 19 వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి ముఖ్య అతిధులు రాష్ట్ర నాయకులు కదాసి రవీందర్ నివాళ్ళు అర్పించడం జరిగింది. జిల్లా అధ్యక్షులు పుల్లూరు ఉమేష్ అధ్యక్షత నిర్వహించిన ఈ సమావేశం లో రాష్ట్ర నాయకులు కదాసి రవీందర్ మాట్లాడుతూ బీజేపీ, కాంగ్రెస్, బిఆరెస్ పార్టీలు బహుజనులను మోసం చేస్తు రాజకీయ పబ్బం గదువుతున్నాయి. బీసీ ల 42% రిజర్వేషన్ల మీద ఈ ఆధిపత్య కుల పార్టీలు కలిసి నాటకం ఆదుతున్నాయని వాటికి సరైన గుణపాఠం చెప్పాలంటే స్థానిక సంస్థల ఎలక్షన్స్లో బీఎస్పీ నాయకులను గెలిపించాలని కోరారు. ఈ సమావేశం లో జిల్లా ఇంచార్జి గజ్జెల తిరుపతి మౌర్య, జిల్లా ఉపాధ్యక్షులు ఈర్ల మల్లేష్ ముదిరాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండనోల నరేష్ కార్యదర్శి జేరిపోతుల రవీందర్, గజ్వేల్ అధ్యక్షులు కొమ్మ చంద్రం, హుస్నాబాద్ అధ్యక్షులు వేల్పుల రాజు ,దుబ్బాక అధ్యక్షులు రాజు, అసెంబ్లీ ఇన్చార్జులు పచ్చిమట్ల రవీందర్ గౌడ్, బోయిని బాబు ,పంగ బాబు ,మోతే నర్సింలు మరియు సంపత్ ,శంకర్, నాగరాజు, ప్రసాద్ తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.



## చలో బస్ భవన్ ముట్టడి సందర్భంగా ముందస్తు అరెస్టులు

**నంగునూరు మండలం, అక్టోబర్ 9 (సిద్దిపేట పవర్)**

పెరిగిన ఆర్టీసీ బస్ చార్జీల పెంపును నిరసిస్తూ చలో బస్ భవన్ ముట్టడికి బయలుదేరిన నంగునూరు మండల బిఆర్ఎస్ నాయకులను రాజగోపాల్పేట పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ బస్సు చార్జీలు తగ్గించే వరకు పోరాటం కొనసాగుతుందని తెలిపారు. సామాన్య ప్రజలకు న్యాయం జరిగే వరకూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేసీఆర్, హరీష్ రావు మార్గదర్శకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ప్రజా పోరాటం చేస్తుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శనిగరం బాబు, బిఆర్ఎస్వి మండల కోఆర్డినేటర్ తప్పేట పరశురాములు, టిఆర్ఎస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్, సోషల్ మీడియా ఇంచార్జ్ రాము, నాయకులు ఏలేటి అనిల్ రెడ్డి, రంగు చింటూ గౌడ్, ఎండి ఇమ్రాన్, రాజు తదితరులు పాల్గొన్నారు





# మన దేశ సనాతన ధర్మం, సంప్రదాయాలు ఎంతో గొప్పవి

- **రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ**
- **స్కందగిరి ఆలయంలో వేద విద్వాన మహాసభకు హాజరు**

**సికింద్రాబాద్, అక్టోబర్ 09 ( సిద్దిపేట పవర్ ) :**

మన భారతీయుల జీవన ప్రమాణాలు, సనాతన ధర్మం, సంస్కృతి సాంప్రదాయాలు ఎంతో గొప్పవని, అవి మన వేద విజ్ఞానంతో ముడిపడి ఉన్నాయని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. మన దేశ ప్రాచీన సంస్కృతి, అసలైన దేశచరిత్ర, వేదాలను నేటి తరం తెలుసుకోవాలని ఆయన సూచించారు. పద్మారావునగర్ లోని స్కందగిరి శ్రీసుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో జరుగుతున్న శ్రీ జనార్ధనానంద సరస్వతీ స్వామి సంస్కృతి ట్రస్ట్ రజతోత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా తెలంగాణ వేద విద్వాన మహాసభల నిర్వాహకులను ఆయన అభినందించారు. రజతోత్సవాల ప్రత్యేక సంచికను ఈసందర్భంగా గవర్నర్ విడుదల చేశారు. శ్రీస్కందగిరి స్వామి ఆలయ ఛైర్మన్, రిటైర్ట్ ఐఏఎస్ అధికారి ఎల్వీ సుబ్రహ్మణ్యం, ఆలయ మేనేజింగ్ ట్రస్టీ కృష్ణన్ రాజమణి, శ్రీజనార్ధన సరస్వతీ స్వామి సంస్కృతి ట్రస్ట్ ఛైర్మన్ తూములూరి సాయినాథ్ శర్మ, కార్యదర్శి బ్రహ్మానంద శర్మ,చింతపల్లి సుబ్రహ్మణ్యం, ఎన్వీ శ్రావణ్ తో పాటు పలువురు ప్రముఖులు, వేద పండితులు, వేద విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.






## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత చిలుకూరి వెంకట్రాంరెడ్డికి ఘన సన్మానం

- **పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా శాఖ మండల శాఖ ఆధ్వర్యంలో ఘన సన్మానం**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీత పి ఆర్ టి యు టి ఎస్ జగదేవపూర్ మండల అధ్యక్షులు చిలుకూరి వెంకట్రాం రెడ్డి స్కూల్ అసిస్టెంట్ మ్యాస్ జెడ్ పి యస్ గొల్లపల్లి బుధవారం పి ఆర్ టి యు టి ఎస్ జగదేవపూర్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి బొద్దు నాయక్ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి శ ఆధరాసుపల్లి శశిధర్ శర్మ మండల శాఖ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి శశిధర్ శర్మ మాట్లాడుతూ స్వంత గ్రామంలో విధులు నిర్వహిస్తున్న వెంకట్రాంరెడ్డి విధుల పట్ల ఎంతో నిబద్ధతతో పనిచేస్తారని, పాఠశాల అభివృద్ధి గురించి నిరంతరం శ్రమిస్తూ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందంతో సమన్వయం చేసుకుంటూ తల్లిదండ్రులతో మాట్లాడుతూ పాఠశాల బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నారని కొనియాడారు.అవార్డు గ్రహీత వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ పాఠశాల సమగ్ర అభివృద్ధితోపాటు, విద్యార్థుల అభివృద్ధికి తన సేవలను కొనసాగిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు సీనియర్ నాయకులు రామకృష్ణారెడ్డి, గొల్లపల్లి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు నరేందర్, అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్, రఘురాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు నర్సింహా రెడ్డి, మహిళా ఉపాధ్యక్షులు సంధ్యా కుమారి, పిఎస్ గొల్లపల్లి ప్రధానోపాధ్యాయులు జ్యోతి, పి ఆర్ టి యు బృందం శ్రీనివాస్ రెడ్డి నాగరాజు నర్సింలు శ్రీనివాస్ వాణి మేనక విజయలక్ష్మి, శ్రీనివాస్ విమల రజిత నవీన్ తదితరులు పాల్గొన్నారు.

**చిన్న కోడూరు మండలం గంగా పూర్ గ్రామం లో రాష్ట్ర మాజీ ఎస్సి ఎస్టీ కమిషన్ ఛైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తండ్రి ఎర్రోళ్ల విజ్జయ్య మృత దేహానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు , బి ఆర్ ఎస్ నేతలు.**







## నూతనంగా సిద్దిపేట రుద్రారం మిరుదొడ్డి బస్సును ప్రారంభించిన సిద్దిపేట డిఎం ప్రారంభించారు

**సిద్దిపేట పవర్ మిరుదొడ్డి అక్టోబర్ 9**

సిద్దిపేట జిల్లా మండల కేంద్రమైన మిరుదొడ్డి లో కొత్త బస్టాండ్ కి పూర్వ వైభవం వస్తుందని త్వరలోనే మిరుదొడ్డి బస్టాండ్ ను సరికొత్త హంగులతో నిర్మిస్తామని గ్రామ గ్రామాన బస్సు వెళుతుందని సిద్దిపేట డిఎం తెలిపారు. మిరుదొడ్డి తాజా మాజీ ఎంపిటిసి సుతారి నర్సింలు ఆధ్వర్యంలో మిరుదొడ్డిలోని కొత్త బస్టాండ్ వద్ద నైట్ అవుట్ బస్సును ప్రారంభించారు అనంతరం తాజా మాజీ ఎంపిటిసి నరసింహులు గ్రామ ప్రజలు నాయకులు ప్రయాణికులు కలిసి బస్సును ప్రారంభించారు.







## పెద్దగుండవెల్లి గ్రామం లో గర్భ వతి లకుపోషణ అవగాహన

- **ఆరోగ్యమే మహాభాగ్యం గర్భిణులకు సూచన**

**దుబ్బాక సిద్దిపేట పవర్ అక్టోబర్ 9 ప్రతినిధి**

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పెద్దగుండవెల్లి గ్రామంలో వి వో భవనం లో అంగన్వాడి టీచర్ ఆధ్వర్యంలోపోషణ ఉత్సవాలు గణమగా జరిగింది. గర్భవతి గర్భవతులకుపోషణ ఆహారంఅవగాహన కార్యక్రమం డ్వాక్రా మహిళ భవనంలో కార్యక్రమం నిర్వహించారు. గర్భవతి ఉన్న సమయంలో ఆహారం సమయాన్ని పాటించి తన బిడ్డ రక్షణకు మనమే బాధ్యులని అంగన్వాడి టీచర్లు అవగాహన కల్పించారు. ప్రతి మహిళ గర్భం మొదటి నెల నుంచి మంచి ఆహారం భోజనాలు పోష కాలు తీసుకోవాలని వారు సూచించారు. అంగన్వాడి లో ప్రతిరోజు భోజనంతో పాటు మంచి ఆహారం అందించడమే మా లక్ష్యం అని వారు అన్నారు.
సూపెర్వైజర్ రాజేశ్వరి, హెల్త్ ఆఫీసర్ శ్యామల, అంగన్వాడీ టీచర్స్, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర ఉద్యాన అభివృద్ధి ప్రణాళిక–2035'ను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**



శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం రూపొందించిన 'తెలంగాణ రాష్ట్ర ఉద్యాన అభివృద్ధి ప్రణాళిక-2035'ను ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు ఆవిష్కరించారు. ఉద్యాన పంటల ఉత్పత్తిని పెంచేందుకు 2035 వరకు అనుసరించాల్సిన లక్ష్యాలను ఈ ప్రణాళికలో నిర్దేశించారు. వచ్చే పది సంవత్సరాలలో అనుసరించాల్సిన అభివృద్ధి ప్రణాళిక ఇది.
డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి ఈ ప్రణాళికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్‌చాన్సలర్ డి. రాజిరెడ్డి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఐదు సంవత్సరాల్లో 1.32 లక్షల ఎకరాల్లో పండ్ల తోటలు, 2.45 లక్షల ఎకరాల్లో కూరగాయల పంటల విస్తీర్ణం, దిగుబడులు, ఉత్పత్తిని పెంచడం లక్ష్యంగా ప్రణాళికలో నిర్దేశించారు. వచ్చే ఐదు సంవత్సరాల్లో రూ. 921.40 కోట్లు సాగు పెట్టుబడిగా, అలాగే రూ. 942.50 కోట్లు డ్రిప్ కోసం పెట్టుబడిగా కేటాయిస్తే, ఒక్క రూపాయి పెట్టుబడికి నాలుగు రూపాయల లాభం పొందే అవకాశం ఉందని ప్రణాళిక పేర్కొంది. ఉద్యాన విశ్వవిద్యాలయం రూపొందించిన రకాలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రస్తుత విస్తీర్ణంలో అమలు చేయడం వల్ల ఏటా రూ. 1,341 కోట్ల ఉత్పత్తి విలువను సాధించవచ్చని అంచనా వేసింది. వివిధ పంటల్లో మిగులు, ఉత్పత్తి లోటు ప్రాతిపదికగా కార్యాచరణను అమలు చేయాలని, మిగులు ఉత్పత్తి ఉన్న పంటలు, లోటు ఉత్పత్తి ఉన్న పంటలు గుర్తించి, వాటికి అనుగుణంగా విస్తీర్ణం పెంచడం, ఉత్పాదకత సామర్థ్యాన్ని అభివృద్ధి చేయడం, పంట యాజమాన్యం, మార్కెటింగ్ వంటి అంశాలను ప్రణాళికలో సమగ్రంగా వివరించారు.

**ప్రణాళికలోని ప్రధాన అంశాలు**

**విస్తీర్ణం పెంచడం**

పండ్లు, కూరగాయలలో విస్తీర్ణం పెంచడానికి అనువైన జిల్లాలను నేల స్వభావం, వాతావరణ పరిస్థితులను పరిగణలోకి తీసుకొని ఉద్యాన విశ్వవిద్యాలయం ఎంపిక చేసింది. పండ్ల పంటలలో జామ, బొప్పాయి, అరటి, సపోటా, దానిమ్మ, డ్రాగన్ ఫ్రూట్ (కమలం పండు). ద్రాక్ష, ఖర్జూరం అంజీర్, నేరేడు, ఉసిరి సీతాఫలం 1.32 లక్షల ఎకరాలలో 2030 వరకు అనువైనవిగా నిర్ధారించిన జిల్లాలలో విస్తీర్ణం పెంచుకోవచ్చు. కూరగాయలలో 2030కు 2.45 లక్షల ఎకరాలలో అనువైనవిగా నిర్ధారించిన జిల్లాలలో టమాటో, వంగ, క్యారెట్, క్యాబేజ్, దోస, కాలిఫ్లవర్, ముల్లంగి, ఉల్లి, ఆలుగడ్డ, ఆకుకూరలు, బీర, సొర, మిరప, బెండ, కాకర మరియు చిక్కుడు పంటల విస్తీర్ణం పెంచడానికి కృషి చేయాలి. ఆఫ్ సీజన్ కూరగాయలు పెంపకంపై విశ్వవిద్యాలయం తయారు చేసిన ప్రణాళిక అమలుపరచాలి. సంవత్సరం పొడుగునా కూరగాయల లభ్యతకు, వివిధ వ్యవధుల్లో కూరగాయల సాగు, షేడ్ నెట్లో, రక్షిత వసతులలో కూరగాయలు పెంచడం వంటి పద్ధతులను అవలంబించాలి.

**ఉత్పాదకత పెంచడం**

ఉద్యాన విశ్వవిద్యాలయం పెంపొందించిన సాంకేతికతను పండ్లు, కూరగాయలు, ఔషధ మరియు సుగంధ ద్రవ్యాల పంటలలో అమలుపరిచి అధిక దిగుబడి పొందేందుకు ప్రయత్నం చేయాలి. పంట నష్టాలను తగ్గించడానికి వాతావరణ ఆధారిత సూచనలు సమయానుకూలంగా విడుదల చేయాలి. ప్రతి మండలంలో వ్యవసాయ యంత్రాల కొరకు కనీసం ఒక కస్టమ్ హైరింగ్ సెంటర్ను ఏర్పాటు చేయడం ద్వారా రైతులు సకాలంలో సాగు పనులు పూర్తి చేయగలిగి నష్టాలను తగ్గించు కోగలుగుతారు. ఉద్యాన అధికారులు, విస్తరణ అధికారులు, శాస్త్రవేత్తలు మరియు రైతులు నైపుణ్యాలను పెంపొందించే కార్యక్రమాలను రూపొందించి అమలు చేయాలి.

**ఉత్పాదకత సామర్థ్యాన్ని పెంచడం**

కోతానంతర పంట యాజమాన్యం
కోత అనంతరం పంట నష్టం తగ్గించడానికి కావలసిన శీతల నిల్వ గిడ్డంగులు, పండ్లను మాగబెట్టే కేంద్రాలు, నిల్వ వసతులతో మార్కెటింగ్ యార్డ్, శీతల రవాణా వంటి మౌలిక వసతులు కల్పించాలి. ఉల్లి పండించే ప్రాంతాలలో తక్కువ ఖర్చుతో నిల్వ సదుపాయాలు కల్పించాలి. ఎగుమతులు ప్రోత్సహించడానికి హైదరాబాదులోని అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో తగిన మౌలిక సదుపాయాలతో సమీకృత ప్యాక్ హౌస్ ఏర్పాటు చేయాలి. నాణ్యత పెంచడం, నిల్వ కోతానంతర పంటల నిర్వహణ, పురుగుమందు అవశేషాలు లేని ఉత్పత్తి, నిల్వకాలం పెంచడం, విలువ జోడింపు పై పరిశోధనలు విస్తృతం చేయాలి.

**మార్కెటింగ్**

రైతు ఉత్పత్తి సంఘాల ద్వారా సామూహిక క్రయవిక్రయాలను, పంట సాగు మరియు కోతానంతర పంట యాజమాన్యంలో సామూహిక కార్యకలాపాలను ప్రోత్సహించాలి. తెలంగాణ ప్రభుత్వం మొదలుపెట్టిన వ్యవసాయ మార్కెట్ యార్డ్లలో పండ్లు, కూరగాయల క్రయవిక్రయాలను సక్రమంగా అమలుపరిచేలా చర్యలు చేపట్టాలి, ఉద్యాన పంటల ధరల ముందస్తు సూచనలపై మార్కెటింగ్ ఇంటలిజెన్స్ కేంద్రాన్ని ఉద్యాన విశ్వవిద్యాలయం, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కలిసి నిర్వహించేలా శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయంలో నెలకొల్పాలి. ఈ సూచనలు రైతులకు సకాలంలో అందాలి. ఈ ప్రణాళిక పుస్తకాన్ని డాక్టర్ డి. రాజి రెడ్డి డాక్టర్ ఎ. భగవాన్ డాక్టర్ జి.పి. సునందిని రూపొందించారు.



# నిప్పులపై నీళ్లు చల్లిన హైకోర్టు

**సిద్దిపేట పవర్ ప్రతినిధి:**

స్థానిక ఎన్నికల షెడ్యూల్ తో గత కొన్ని రోజులుగా గ్రామాల్లో వేడి వాతావరణం నెలకొంది. కాగా 50% పైగా స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లు కేటాయించడంతో ఎన్నికలు వాయిదా పడతాయని పలువురు మేధావులు తెలిపినప్పటికీ బుధవారం పిటిషన్ దార్లు రిజర్వేషన్ 50 శాతానికి మించి ఉందని దీనిపై స్టే ఇవ్వాలని హైకోర్టును కోరడంతో స్టే ఇవ్వడానికి ధర్మాసనం నిరాకరించడంతో ఇక ఎన్నికలు జరగడం ఖాయం అనుకున్నారందరూ. ఎన్నికల కమిషన్ సైతం గురువారం ఉదయం నోటిఫికేషన్ విడుదల చేయడంతో ఇక అంతా సాఫీగా జరుగుతుందకున్న క్రమంలో హైకోర్టు ఇచ్చిన తీర్పు నిప్పులపై నీళ్లు చల్లినట్లు అయింది. గత కొన్ని రోజులుగా గ్రామాల్లో నెలకొన్న వేడి ఒక్కసారిగా చల్లబడింది. రిజర్వేషన్ల ఆధారంగా ముందుకు వచ్చిన అభ్యర్థులు ఇప్పటికే తమ వర్గాలు తయారు చేసుకొని ఖర్చులు సైతం చేశారు. తీరా హైకోర్టు తీర్పుతో ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయో... ఒకవేళ జరిగితే మళ్లీ ఇదే రిజర్వేషన్ వస్తుందో లేదో అని అయోమయంలో పడ్డారు.

**బీసీల ఆశలు అడియాసలు.**
**హైకోర్టు స్టే తో ఆగిన ఎన్నికల ప్రక్రియ.**
**నేడు రాష్ట్ర బందుకు బీసీ సంఘాల పిలుపు.**

బీసీలకు రాజ్యాధికారం దిశగా స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో పై రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం (హైకోర్టు) స్టే విధించడంతో బీసీల ఆశలు అడియాసలయ్యాయి. రాష్ట్ర ఎన్నికల సంఘం తొలి దశ ఎన్నికలకు గురువారం నోటిఫికేషన్ విడుదల చేయడంతో ఆశావహులు ఆయా స్థానాలకు పోటీ చేసేందుకు కసరత్తు చేసుకున్నారు. బుధవారం హైకోర్టులో బీసీ రిజర్వేషన్లపై సుదీర్ఘ వాదోపవాదాలు జరగడం ప్రసార మాధ్యమాల్లో బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇచ్చేందుకు నిరాకరిస్తోందని వార్తలు వెలువడడంతో బీసీ నాయకులు ఎన్నికల ప్రక్రియ సజావుగానే సాగవచ్చని భావించి ఎన్నికల బరిలో దిగేందుకు దూకుడు ప్రదర్శించారు. ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థుల దూకుడుకు గురువారం అనూహ్యంగా స్థానిక ఎన్నికలపై హైకోర్టు స్టే విధించడంతో ఎన్నికల ప్రక్రియ పూర్తిగా ఆగిపోయినట్లయింది. ఈ ఎన్నికలకు ముందు దసరా పండగ రావడంతో అప్పటినుంచి బతుకమ్మ పండగ పేరుతో ఆశావహులు ప్రజలను తమకు అనుకూలంగా తిప్పుకునేందుకు శక్తి కొలది ప్రయత్నాలు కూడా చేశారు. ఈ క్రమంలోనే ఎన్నికలు రావడంతో బీసీలు పోటీ చేసేందుకు ముందుకు సాగారు. బీసీలు పోటీ చేసే ఆయా స్థానాల్లో అగ్రకుల నాయకులకు మింగుడు పడని, దిక్కుతోచని స్థితిలో అంతర్గత సమావేశాల్లో బీసీ రిజర్వేషన్లపై తీవ్ర అసహనం, అసంతృప్తి వ్యక్తం చేసినట్లుగా తెలుస్తూ వస్తోంది. బీసీలు రాజ్యాధికారం లక్ష్య సాధనలో రిజర్వేషన్ల అనుకూల ఫలాలను అందుకునే క్రమంలో హైకోర్టు స్టే విధించడంతో బిసి ఆశావహుల్లో అసంతృప్తితో పాటు ఐక్యతరాగం ప్రదర్శిస్తున్నారు. పార్టీలకతీతంగా బీసీ నాయకులంతా ఒకరికొకరు చర్చలు జరుపుకుంటూ భవిష్యత్ కార్యాచరణపై రాజకీయ పార్టీలే కాకుండా ప్రజా సంఘాలు గొంతు కలుపుతూ నేడు బీసీ సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర బందుకు పిలుపునిచ్చారు.

**టీ. గణేష్ బాబు**
**సీనియర్ జర్నలిస్టు**





# గాంధీలో ముగిసిన బీసీఎంఈ మూడు రోజుల శిక్షణ

- **పాల్గొన్న రాష్ట్రంలోని 25 మెడికల్ కాలేజీల ఫ్యాకల్టీ మెంబర్స్...**

**సికింద్రాబాద్, అక్టోబర్ 09 ( సిద్దిపేట పవర్ ) :**

మెడికల్ ఎడ్యుకేషన్‌లో ప్రాథమిక కోర్సు (బీసీఎంఈ) కు సంబంధించిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమం రీజినల్ సెంటర్ సికింద్రాబాద్ గాంధీ మెడికల్ కాలేజీలో గురువారం గాంధీ మెడికల్ కాలేజీ లో ముగిసింది. ప్రిన్సిపాల్ డా.ఇందిరా, గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వాణి, ఉస్మానియా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా.రాజారావు, రీజినల్ సెంటర్ కన్వీనర్ డా.కిరన్ మాదల లు పాల్గొన్నారు. ఇది దేశవ్యాప్తంగా వైద్య విద్యా ప్రమాణాలను మెరుగుపరిచే ఉద్దేశ్యంతో నేషనల్ మెడికల్ కౌన్సిల్ ప్రవేశపెట్టిన సీబీఎంఈ (కంపిటెన్సీ ఆధారిత మెడికల్ ఎడ్యుకేషన్) లో భాగంగా నిర్వహించబడుతుందని ఎన్ఎంసీ రీజినల్ సెంటర్ కన్వీనర్ డా.కిరన్ మాదల తెలిపారు. గత 8 నెలల కాలంలో రాష్ట్రంలోని ఆయా కాలేజీలకు చెందిన 300 మంది ఫ్యాకల్టీ కి శిక్షణ ఇచ్చామని ఆయన పేర్కొన్నారు. శిక్షణలో తెలంగాణ రాష్ట్రంలోని 25 మెడికల్ కాలేజీ లకు చెందిన ప్రిన్సిపాల్స్, సూపరింటెండెంట్లు,ఎంఈయూ,సీసీ సభ్యులు పాల్గొనగా, వీరికి గురువారం జరిగిన కార్యక్రమంలో సర్టిఫికెట్లను అందచేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ డా.రవిశేఖర్ రావు,డా.రాజారామ్, కో కన్వీనర్ డా.సుభోద్ కుమార్,ఫ్యాకల్టీ డా. తిరుపతిరావు, డా.అనిల్,డా.జుబేర్, డా.సృజన,డా.హిమబిందు పాల్గొన్నారు.




# మాజీ కార్పొరేషన్ చైర్మన్ కి పితృవియోగం

- **పరామర్శించిన చేర్యాల మండల బి.ఆర్.ఎస్ నాయకులు**

**చేర్యాల, అక్టోబర్ 9 (సిద్దిపేట పవర్)**

తెలంగాణ రాష్ట్ర మాజీ SC ST చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తండ్రి ఎర్రోళ్ల విజ్జయ్య గురువారం పొద్దున చనిపోయారు..విషయం తెలుసుకున్న చేర్యాల మండల బి.ఆర్.ఎస్ నాయకులు వారి ఇంటికి వెళ్లి విజ్జయ్య మృతదేహం పై పూలమాల వేసి నివాళులు అర్పించారు, అనంతరం ఎర్రోళ్ల శ్రీనివాస్ ను పరామర్శించారు..ఈ సందర్భంగా వారు మన రాష్ట్రానికి గొప్ప యువజననేతను అందించిన విజ్జయ్య ఈరోజు మరణించడం బాధాకరం అని, ఎర్రోళ్ల శ్రీనివాస్ కి మరియు అతని కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి నీ తెలియజేశారు.. కార్యక్రమంలో చేర్యాల మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మంగోల్ చంటి, చేతిరెడ్డి సందీప్ రెడ్డి, బి.ఆర్.ఎస్ యువ నాయకులు తాండ్ర సాగర్, గోనెపల్లి మహేష్, మీనుగు హరీష్‌లు పాల్గొన్నారు..


# ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బస్సులో అగ్ని ప్రమాదం, తప్పిన పెనుముప్పు

- **ఆర్మీ ఏరియాలో ఫైర్ ఇన్సిడెంట్ తో ఆర్మీ సిబ్బంది అలర్ట్..**

**సికింద్రాబాద్, అక్టోబర్ 09 ( సిద్దిపేట పవర్ ) :**



కంటోన్మెంట్ లో గురువారం ఉదయం పెను ప్రమాదం తప్పింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...ఏఓసి రోడ్డు లో విద్యార్థులతో వెళుతున్న ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బస్సు ఇంజిన్ లో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. గమనించిన డ్రైవర్ వెంటనే బస్సును ఆపేశాడు. అక్కడే ఉన్న ఆర్మీ సిబ్బంది అలర్ట్ అయి, విద్యార్థులను బస్సు నుంచి దింపి ప్రమాదం నుండి కాపాడారు. మరోవైపు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వగా, ఫైర్ ఇంజన్ సకాలంలో సంఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పివేసింది. దీంతో అటు పిల్లలు ఇటు సైనికులు ఊపిరి పీల్చుకు న్నారు. ప్రమాద సంఘటన జరిగిన ప్రాంతంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించి, వాహనాల రాకపోకలను నిలిపివేశారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇదిలా ఉంటే వాహనాల్లో అకస్మాత్తుగా అగ్ని ప్రమాదాలు జరగడానికి కారణాలను తెలుసుకొనే అంశంపై డ్రైవర్లకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పిల్లల తల్లిదండ్రులు స్కూలు యాజమాన్యాన్ని కోరారు.




# స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే దమ్ములేకనే 42శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ డ్రామా

- **కొమురవెల్లి బిఆర్ఎస్ నాయకులు గురువయ్య గౌడ్**

**సిద్దిపేట పవర్:**



స్థానికసంస్థల ఎన్నికలు నిర్వహించే దమ్ములేకనే 42 శాతం రిజర్వేషన్లు అంటూ బడుగు బలహీన వర్గాల ప్రజలను కాంగ్రెస్ మోసంచేస్తున్నదని టిఆర్ఎస్ నాయకులు బుడిగే గురువయ్య గౌడ్ అన్నారు.మాయ మాటలు చెప్పి గతంలో బిసిలను మోసం చేసి గద్దెనెక్కింది ఈ కాంగ్రెస్.ఇప్పుడు కూడా అదే మోసంతో స్థానిక సంస్థ ఎన్నికల్లో లభిపొందాలని చేసిన కుట్రలు పటాపంచలయ్యాయి.ఈ నోటిఫికేషన్ వల్ల ఇప్పటికే గ్రామాలలో ఆశావాహులు ఖర్చులపాలయ్యారు వారి పరిస్థితి ఏంటని ప్రశ్నించారు.420 హామీల తరహాలోనే 42శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ డ్రామాలు ఆడుతుందని మండిపడ్డారు.బీసీ రిజర్వేషన్ల కోసం సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో కొట్లాడాలి ,అఖిల పక్షాలను భాగస్వామ్యం చేయాలి.ఢిల్లీ వేదికగా జరగాల్సిన పోరాటాన్ని సీఎం రేవంత్ రెడ్డి గల్లీలో చేస్తున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను అన్ని వర్గాల ప్రజలు గమనిస్తున్నారని,వారి చేతుల్లో ఈ ప్రభుత్వానికి గుణపాఠం స్థానిక ఎన్నికల్లో తప్పదని అన్నారు.

